
2లో

## శివ్వంపేటలో నామినేషన్ల జాతర




# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శుక్రవారం 5 డిసెంబర్ 2025 | పేజీలు : 10



2లో

# దత్తగిరికి పోటెత్తిన పోటెత్తిన భక్తులు

- భక్తిశ్రద్ధలతోదత్త జయంతి
- స్వామివారికి డోలారోహణం
- ముగిసిన దత్త, చండీ యజ్ఞం
- సందడి చేసిన నటుడు పృథ్విరాజ్


2లో



# గూడూరులో ఘనంగా శ్రీ దత్త జయంతి మహోత్సవాలు

శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మితమైన శ్రీ గురు పీఠంలో శ్రీ దత్తాత్రేయ స్వామి-శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో శ్రీ దత్త జయంతి ఉత్సవాలు,గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని రమాదేవి-శివకుమార్ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో పండితుల సాన్నిధ్యంతో ఘనంగా నిర్వహించారు.



# స్థానిక సంస్థల నామినేషన్లు శాంతియుతంగా వేయండి

### అభ్యర్థులకు, ప్రజలకు డీఎస్పీ నరేందర్ గౌడ్ కీలక సూచనలు

స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ దశ ప్రారంభమైన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, న్యాయంగా సాగాలని లక్ష్యంగా పెట్టుకున్న పోలీసు విభాగం అన్ని శాఖలతో సమన్వయం చేస్తూ భద్రతా చర్యలను చేపట్టింది.ఈ సందర్భంగా తూప్రాన్  డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ అభ్యర్థులందరూ నామినేషన్లు నిబంధనలకు అనుగుణంగా వేయాలని, ఎవ్వరూ గుంపులు, ప్రదర్శనలు చేసి ఉద్రిక్తతలకు కారణం కాకూడదు అని స్పష్టం చేశారు.

2లో

# శివ్వంపేటలో నామినేషన్ల జాతర

**ప్రజాప్రతినిధులతో కార్యకర్తలతో కార్యాలయాలు సందడిగా కనిపించాయి.**

**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 04:** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా శివ్వంపేట మండలంలో నామినేషన్ల జాతర సందడిగా కొనసాగుతోంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత అభ్యర్థులు, వారి అనుచరులు,పార్టీ నాయకులు వరుసగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుంటూ వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నారు.ప్రతి రోజు ఉదయం నుంచే కార్యాలయ పరిసరాలు రద్దీగా రాజకీయ కార్యకర్తలతో కిక్కిరిసిపోతున్నాయి.అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సమర్పించేందుకు భారీగానూ, ఉత్సాహం గానూ బృందాలతో రావడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. డప్పులు,బ్యాండ్లు,పార్టీ జెండాలు,నినాదాలతో ప్రాంతం పండుగ మూడ్‌లోకి వెళ్లిపోయింది.ప్రముఖ పార్టీలు తమ అధికరణ పత్రాల జారీ ప్రక్రియను వేగవంతం చేయడంతో మరి కొంతమంది నాయకులు బరిలోకి దిగేందుకు సన్నద్ధమవుతున్నారు. అభ్యర్థుల విజయం కోసం మద్దతుదారులు దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం కూడా కనిపిస్తోంది. అధికారులు మాత్రం నామినేషన్ ప్రక్రియను పారదర్శకంగా, శాంతియుతంగా పూర్తిచేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.సెక్యూరిటీని పెంచి, అభ్యర్థుల గుంపులను క్రమపద్ధతిలో మాత్రమే లోపలికి అనుమతిస్తున్నారు. ఎన్నికల వేడిలో శివ్వంపేట రాజకీయాలు మరింత ఉత్కంఠభరితంగా మారుతున్నాయి. రేపు కూడా నామినేషన్ల రద్దీ ఇంకా పెరిగే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. అధికారులు పోలీసు యంత్రాంగం ఎలాంటి అవాంఛనీయ సంఘటన చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు,

# గూడూరులో ఘనంగా శ్రీ దత్త జయంతి మహోత్సవాలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 04:** శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మితమైన శ్రీ గురు పీఠంలో శ్రీ దత్తాత్రేయ స్వామి-శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో శ్రీ దత్త జయంతి ఉత్సవాలు,గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగొని రమాదేవి-శివకుమార్ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో పండితుల సాన్నిధ్యంతో ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి,జిల్లా సంస్థ చైర్‌పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి,హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "మా ప్రాంతంలో ఇంత భవ్యంగా శ్రీ దత్తాత్రేయ స్వామి,శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాల నిర్మాణం,భక్తుల్లో భక్తి స్ఫూర్తిని పెంపొందిస్తోంది.దైవ అనుగ్రహంతో ప్రజలందరికీ సుఖసంతోషాలు,పాడిపంటలు సమృద్ధిగా కలగాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా,మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణ గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్,ట్రస్ట్ సభ్యులు బిక్షపతి యాదవ్,నోముల హనుమంత్ గుప్తా,స్వరాజ్యలక్ష్మి,శ్రీనివాస్ గౌడ్,కొడకంచి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.శెట్టిపల్లి బిక్షపతి గౌడ్ కుటుంబ సభ్యులు అన్నదానాన్ని నిర్వహించారు.ఆలయ పండితులు శక్తి తివారి,ఆశు తివారి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# దత్తగిరికి పోటెత్తిన పోటెత్తిన భక్తులు

**భక్తిశ్రద్ధలతోదత్త జయంతి స్వామివారికి డోలారోహణం**

**ముగిసిన దత్త, చండీ యజ్ఞం**

**సందడి చేసిన నటుడు పృథ్విరాజ్**

**జహీరాబాద్, డిసెంబర్ 04( ప్రజా జ్యోతి న్యూస్ )** జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతున్న ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమానికి భక్తులు భారీ సంఖ్యలో పోటెత్తారు. గురు వారం త్రిమూర్తి స్వరూపుడైన దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గత మూడు రోజులుగా నిర్వహించిన దత్త, చండీ, గాయత్రి యజ్ఞం గురువారం వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య పూర్ణాహుతితో ముగిసింది. మధ్యాహ్నం దత్తాత్రేయ స్వామి వారికి మహిళలు భక్తులు డోలారోహణం నిర్వహించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారి దర్శించు కున్నారు. ప్రముఖ హాస్యనటుడు పృథ్విరాజ్ దంపతులు యజ్ఞంలో పాల్గొని సందడి చేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఝరాసంగం ఎస్సై క్రాంతి కుమార్, ట్రస్టు సభ్యులు ఏర్పాట్లు చేశారు.

# స్థానిక సంస్థల నామినేషన్లు శాంతియుతంగా వేయండి

**అభ్యర్థులకు, ప్రజలకు డీఎస్పీ నరేందర్ గౌడ్ కీలక సూచనలు**

**వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్ 4**
స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ దశ ప్రారంభమైన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, న్యాయంగా సాగాలని లక్ష్యంగా పెట్టుకున్న పోలీసు విభాగం అన్ని శాఖలతో సమన్వయం చేస్తూ భద్రతా చర్యలను చేపట్టింది.ఈ సందర్భంగా తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ అభ్యర్థులందరూ నామినేషన్లు పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా వేయాలని, ఎవ్వరూ అనవసర గుంపులు, ప్రదర్శనలు చేసి ఉద్రిక్తతలకు కారణం కాకూడదు అని స్పష్టం చేశారు.అలాగే ప్రజలకు ముఖ్య సూచనలు చేస్తూ ఎన్నికలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ చట్టవ్యతిరేక కార్యకలాపాలు కనిపించిన వెంటనే పోలీసులకు తెలియ జేయాలని, భయభ్రాంతులకు గురికాకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజల సహకారం తోనే ఎన్నికలను పూర్తిగా శాంతియుత వాతావరణంలో నిర్వహించగలమని డీఎస్పీ పేర్కొన్నారు. పోలీసులు ఇప్పటికే వెల్దుర్తి పట్టణంలో అదనపు పహారాలు, చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తూ ఎన్నికల డ్యూటీలో నిమగ్నమయ్యారు.
అభ్యర్థులు, మద్దతుదారులు ఎలాంటి సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగగా జరగాలని, అందరూ చట్టం, నిబంధనలు పాటిస్తూ సహకరించాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎస్సై రాజు, ఎమ్మార్వో శ్రీనివాస్ ఎంపీడీవో ఉమాదేవి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని చదివితే మెరుగైన ఫలితాలు.. ప్రిన్సిపాల్ సత్తయ్య

**అల్లాదుర్గం డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు వెళితే మెరుగైన ఫలితాలు పొందవచ్చని ప్రభుత్వం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్తయ్య సూచించారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్ట్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సందర్భంగా రాబోయే వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాల కోసం విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, ప్రత్యేక క్లాసులు ఏర్పాటుచేసి విద్యార్థులకు బోధించారు సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంగా చదివినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. విద్య తోనే ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి చేరుకుంటారని ప్రతి విద్యార్థి ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ముందుకు సాగాలన్నారు. వచ్చే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, శ్యామ్ రావు, శివ కుమార్, తదితరులు ఉన్నారు.

# దొంతి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థినుల ప్రతిభకు తానా వేదికపై ప్రశంసలు



**తూప్రాన్ ప్రజా జ్యోతి డిసెంబర్ 4** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆదివారం జూమ్ వేదికపై నిర్వహించిన బాలసాహిత్య భేరి కార్యక్రమంలో దొంతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు.పాఠశాలకు చెందిన అముద భవాని, సోమగారి శ్రీనిత్య, కుమ్మరి మాన పద్య విభాగంలో పాల్గొని తమ స్వీయ రచనలను సమర్పించగా, నిర్వాహకులు వారి ప్రతిభను అభినందించారు. సాహిత్య పట్ల చిన్న వయసులోనే చూపుతున్న అభిరుచి, భావవ్యక్తీకరణ పట్ల న్యాయనిర్ణేతలు ప్రత్యేకంగా ప్రశంసించారు.కార్యక్రమం అనంతరం తానా తరపున అందజేసిన ప్రశంసాపత్రాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ విద్యార్థినులకు అందజేశారు. తెలుగు ఉపాధ్యాయులు సాయిరాంతో పాటు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థినులను అభినందిస్తూ భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయి వేదికలపై మెరవాలని ఆశీర్వదించారు.పాఠశాల విద్యార్థుల ప్రతిభకు వచ్చిన ఈ గుర్తింపు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థుల్లో హర్షాన్ని రేపింది.



# పట్టదేవర అమృత మహోత్సవాలు జయప్రదం చేయండి

## ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి



నారాయణ ఖేడ్ డిసెంబర్ 4( ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లానారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లోని బసవ మండపం లో నిర్వహించిన బసవలింగ పట్టు దేవర అమృత మహోత్సవాలు జయప్రదం చేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. నారాయణఖేడ్ పట్టణం బసవ మండపం లో డిసెంబర్ 7 నుండి 21 వ తారీకు వరకు సాయంత్రం 6:30 నుండి 7:30 వరకు ప్రవచనాలు కార్యక్రమం జరుగుతుందని, బుధవారం ఉదయం యోగ కార్యక్రమం జరుగుతుందని, వీటిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహోత్సవాలకు నా వంతు సహకారం ఉంటుందని అన్నారు. మాజీ జిల్లా ప్రణాళిక సంఘం అధ్యక్షులు నాగేష్ సెట్కార్ మాట్లాడుతూ.. మా ప్రాంతంలో ఈ అమృత్ మహోత్సవాలను జరుగుతున్నాయి కాబట్టి మేమందరం కలిసికట్టుగా పనిచేస్తామని, జయప్రదం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బసవలింగ సమాజం నాయకులు నాగిశెట్టి, కత్తే శివకుమార్ పాటిల్, శివ కుమార్, శంకర్రావు పాటిల్, నందప్ప, వీరిశెట్టి, సంగిశెట్టి, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

## సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవిత దేవి






జహీరాబాద్, డిసెంబర్ 04( ప్రజా జ్యోతి న్యూస్ ) అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పునస్కరించుకొని మండలలీగల్ సర్వీసెస్ కమిటీ జహీరా బాద్ వారి ఆధ్వర్యంలో స్థానిక భవిత కేంద్రంను సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ శ్రీమతి జి. కవిత దేవి సందర్శించారు. అక్కడకు వచ్చే వికలాంగ విద్యార్థులకు అందుతున్న సేవలు, ఆహారం, ఆటవస్తువులు మొదలగు వాటిపై ఆరా తీశారు. ప్యానెల్ న్యాయవాదులు, ఎం.ఈ.వో మరియు అధ్యాపక బృందంతో సమావేశం నిర్వ హించారు. పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. బార్ ప్రెసిడెంట్ గోపాల్, వైస్ ప్రెసిడెంట్ మానెప్ప, న్యాయవాదులు రుద్రయ్య స్వామి, విజయ్ కుమార్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, ఎం.ఈ.వో మాణయ్య, రిటైర్డ్ ఎం.ఈ.వో బస్వరాజ్, మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" - ప్రజలలో డిజిటల్ భద్రతపై చైతన్యం కోసం జహీరాబాద్ రూరల్ పోలీసుల ప్రత్యేక అవగాహన

జహీరాబాద్, డిసెంబర్ 04( ప్రజా జ్యోతి న్యూస్ )సైబర్ ప్రపంచం వేగంగా విస్తరిస్తున్న తరుణంలో ప్రజల భద్రతను కాపాడే కర్తవ్యాన్ని మరింత బలపరిచే లక్ష్యంతో, రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యం లో "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రం లోని ప్రతి పౌరుడికి సైబర్ మోసాలు, వాటిని నివారించే మార్గాలపై అవగాహన పెంచడం ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశానుసారం ఆయన పర్యవేక్షణలో డి%-4-%సి సిబ్బంది నిర్వ హిస్తున్న నెలవారి "సైబర్ జాగృక్తా దివాస్" లో భాగంగా గురువారం జహీరాబాద్ రూరల్ పోలీసులు ఆధ్వర్యంలో రంజోల్ గ్రామంలోని తెలంగాణా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజ్ ఫర్ గర్ల్స్ కాలేజ్ లో ప్రత్యేక అవగా హన కార్యక్రమం నిర్వహించారు. నేటి డిజిటల్ వాతావరణంలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద నష్టానికి దారితీస్తుందని వారు స్పష్టం చేశారు. ఆన్లైన్ లావాదేవీలు పెరగడం, సోషల్ మీడియా వినియోగం విస్తరించడం వంటివి సైబర్ నేరగాళ్లకు కొత్త అవకాశాలను తెచ్చి పెట్టాయని, లోన్ అప్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్




ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, ఫేక్ ట్రేడింగ్ మొదలగున్న రకాల ఫ్లాట్స్ ప్రస్తుతం జరుగు తున్నట్లు తెలిపారు. అందుకే ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండటం తప్పనిసరని అనీ ఎస్.ఐ.యం.కాశీనాథ్ పేర్కొన్నారు. పోలీసులు ముఖ్యంగా "గోల్డెన్ అవర్" ప్రాముఖ్యతను వివరించారు. సైబర్ మోసం జరిగిన వెంటనే మొదటి గంటలో 1930 హెల్ప్లైన్ కు కాల్ చేస్తే కోల్పోయిన డబ్బును తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ సమాచారం విద్యార్థులు మరియు ప్రజల్లో మంచి స్పందన వస్తోంది అని చెప్పినారు. డిజిటల్ అరెస్ట్ పేరిట మోసం ,పోలీసు శాఖ ఎటువంటి సందర్భంలోనూ ఆన్లైన్ లేదా వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయదని, అలాంటి విధానాలు పూర్తిగా మోస పూరితమని హెచ్చరించారు. భయపెట్టి డబ్బు దోచుకునే ప్రయత్నాలను ప్రజలు నిర్లక్ష్యంగా తీసుకోవాలని, ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండాలని సూచించారు. డిసెంబర్ 2 నుండి జనవరి 12 వరకు కొనసాగనున్న "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" ప్రచారం ద్వారా ప్రతి ఇంటికి సైబర్ భద్రత సందేశాన్ని చేరవేయడం లక్ష్యంగా జిల్లా పోలీసులు ముందుకు సాగుతున్నారని తెల్పినారు. సైబర్ నేరాలపై పోరాటంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, అప్రమత్తతే ప్రధాన ఆయుధమని స్టేషను సైబర్ వారియర్ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ వారియర్ రమేష్ , పోలీస్ సిబ్బంది గోపాల్, మోహన్ నాయక్, వనజా, కాలేజ్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ సృజన కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నారి మహిళా వేదికగా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్-17 నిర్వహణ

## లిటిల్ స్టార్ స్కూల్

కల్హేర్. డి. 4. నవంబర్ ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్. కంగ్టి. మనూర్. నిజాంపేట్ సిర్గాపూర్ . ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ 17 ఆధ్వర్యంలో. మహిళా వేదిక (నారి వేదిక) మరియు బాలసురక్ష కార్యక్రమాన్ని బసవప్రదీప్ ఫంక్షన్ హాల్లో విజయవంతంగా నిర్వహించారు.




ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంపాక్ట్ సంస్థలో నారీ సెల్ విభాగం స్థాపకులు నళిని టీచర్ హాజరై, విద్యార్థులకు స్వీయ అవగాహన, నైపుణ్యాభివృద్ధి, స్వీయ రక్షణ పై విలువైన సూచనలు అందించారు. కార్యక్రమంలో ఇంపాక్ట్ వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వరి గారు డబ్బు ప్రాధాన్యత, దాన్ని బాధ్యతగా వినియోగించుకోవడం గురించి వివరించారు. సైకాలజిస్ట్ సంధ్యారామ్ గారు విద్యార్థుల్లో మానసిక ధృఢత్వాన్ని పెంపొందించుకునే పద్ధతులు గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా, నారాయణఖేడ్ రీజియన్-17 రీజనల్ ప్రెసిడెంట్ సంతోష్ గారు కార్యక్రమంలో మాట్లాడుతూ, ఇంపాక్ట్ సంస్థ స్థాపకులు గంప నాగేశ్వర్ రావు గారి ఆలోచనలను పంచుకున్నారు. ప్రతి ఒక్కరిలో కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు వ్యక్తిగత నైపుణ్యాలు ఉండటం ఎంత ముఖ్యమో విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన లిటిల్ స్టార్ స్కూల్ యాజమాన్యం, సిబ్బంది, ఇంపాక్ట్ సభ్యులు ట్రెజరర్ చంద్రకాంత్, నారీ డైరెక్టర్ శ్వేత, బిజినెస్ డైరెక్టర్ సుశాంత్, ట్రైనర్ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

# గ్రామంభివృధి నా లక్ష్యం సర్పంచ్‌గ అవకాశం ఇవ్వండి.. బీరదార్ దత్తు





నారాయణఖేడ్ డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం దోసపల్లి గ్రామపంచాయతీకి సర్పంచ్ గా బీరాదర్ దత్తు గురువారం తన వార్డు సభ్యులతో కలిసి అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా దోసపల్లి గ్రామం నుండి మండల కేంద్రం వరకు పెద్ద ఎత్తున కార్లతో, డప్పు చప్పులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీరదార్ దత్తు మాట్లాడుతూ.. గ్రామంభివృధి నా లక్ష్యం సర్పంచ్ గ అవకాశం ఇవ్వలని బీరదార్ దత్తు తెలిపారు. ఉత్సాహంగా గ్రామస్తులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు. గ్రామంలో తాను సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నానని దత్తు తెలిపారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. యువకుడినైన తనను, మరియు వార్డు సభ్యులను గెలిపించాలని గ్రామ ఓటర్లను వేడుకున్నారు.



## నన్ను గెలిపించండి గ్రామ సేవకునిల పని చేస్తా

### సర్పంచ్ అభ్యర్థిగా బసవరాజ్ పాటిల్

**నారాయణఖేడ్ డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా ఖేడ్ మండలంలోని అంత్వార్ గ్రామపంచాయతీకి సర్పంచ్ అభ్యర్థిగా బసవరాజ్ పాటిల్ గురువారం తన వార్డు సభ్యులతో కలిసి అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....నన్ను గెలిపించండి గ్రామ సేవకునిల పని చేస్తా సర్పంచ్ అభ్యర్థిగా బసవరాజ్ పాటిల్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి డప్పు చప్పులతో బారి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సాహంగా గ్రామస్తులు పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు. గ్రామంలో తాను సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నానని పట్లోల బసవరాజ్ (చెన్ను పటేల్) తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. యువకుడినైన తనను, మరియు వార్డు సభ్యులను గెలిపించాలని గ్రామ ఓటర్లను వేడుకున్నారు.

## గ్రామ అభివృద్ధే నా లక్ష్యం

### సర్పంచ్ బరిలో అభ్యర్థి సల్ల మహేష్ నామినేషన్



**వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్ 4** గ్రామాభివృద్ధే లక్ష్యంగా యువ నాయకులు రాజకీయ రంగంలో అడుగుపెడుతున్న తరుణంలో, స్థానిక యువ నాయకుడు సల్ల మహేష్ వెల్దుర్తి మండలం శేరిలా నుండి సర్పంచ్ పదవికి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నన్ను గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా అనే నినాదంతో ప్రజల్లోకి వస్తున్నాడు.నామినేషన్ సందర్భంగా గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్న ఆయన తాగునీరు, రహదారులు, వీధి లైట్లు, ఆరోగ్య సదుపాయాలు, యువత ఉపాధి, డిజిటల్ సేవలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుని శాశ్వత పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు.యువత నుండి మంచి ఆదరణ లభిస్తుండగా, గ్రామంలో ఆయన ప్రచారం ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. మన గ్రామం మారాలి అంటే మన ఓటు మార్గదర్శకంగా ఉండాలి. పాత పద్ధతులకు ఇక ముగింపు. కొత్త ఆలోచనలు, కొత్త అభివృద్ధి తీసుకొస్తా అని నామినేషన్ అనంతరం ఆయన ప్రజలకు తెలిపారు.

## ప్రజాసేవే ప్రథమ లక్ష్యం

### సర్పంచ్ బరిలో బీజేపీ అభ్యర్థి దండెమ్ ఆదర్శ్

**వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్ 4** సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ తరపున యువ అభ్యర్థిగా దండెమ్ ఆదర్శ్ బరిలోకి దిగారు. గ్రామ ప్రజలకు సేవ చేయడం, గ్రామాభివృద్ధిని వేగవంతం చేయడం తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టంచేశారు.నామినేషన్ కార్యక్రమానికి మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదర్శ్ గ్రామ ప్రజలను ఇంటింటికీ కలుస్తూ సమస్యలను ఓర్పుతో వింటూ పరిష్కార మార్గాలను తెలియజేస్తున్నారు. అనంతరం సర్పంచ్ అభ్యర్థి ఆదర్శ్ మాట్లాడుతూ మన గ్రామం అభివృద్ధి చెందాలంటే పారదర్శక పరిపాలన, శుభ్రత, తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారి మరమ్మతులు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన అత్యంత ముఖ్యమని, నేను గెలిస్తే ఎవరి అభ్యర్థన వచ్చినా తక్షణమే స్పందిస్తానని, ప్రజల అభిప్రాయాలతోనే గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తాను అని చెప్పారు.యువ నాయకుడిగా ముందుకు రావాలన్న తన సంకల్పానికి గ్రామ ప్రజల మద్దతు ఇవ్వాలని



ఆయన కోరారు. మీ ఓటు విలువైనది మార్పుకు నాంది పలికేది. యువతకు అవకాశం ఇస్తే గ్రామం నూతన దిశగా పయనిస్తుందని అయన లుపునిచ్చారు.గ్రామాభివృద్ధికి నిబద్ధతతో పనిచేసే నాయకుడిగా నన్ను గెలిపించాలని కోరుతున్నాను అని దండెమ్ ఆదర్శ్ ప్రజలను అభ్యర్థించారు.



## జోరందుకున్న గ్రామపంచాయతీలో నామినేషన్ లు. బారులు తీరిన అభ్యర్థులు

కల్హే ర్. 4. డిసెంబర్. ప్రజా జ్యోతి. సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లో జోరందుకున్న ఎన్నికల ప్రక్రియ నామినేషన్ వేయడానికి బారులు తేలిన అభ్యర్థులు. 15 గ్రామ పంచాయతీలకు గ్రామ సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ వేయడానికి త్రిముఖ పోటీ ఉండే అవకాశం లేకపోతే ఉండే అవకాశం ల ఉన్నాయని. స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. మండల కేంద్రంలో నాలుగు నామినేషన్ల సెంటర్లో ఉన్నా గాని అభ్యర్థులు బారులు తీరి తమ నామినేషన్ కొరకు పత్రాలు సమర్పించడానికి వేచి ఉండడం గమనారగం. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కల్హే ర్ మండల కేంద్రానికి కోడి గంగారం యొక్క ప్రతిపాదనలను ప్రతిపాదించి నామినేషన్ పత్రాలు సమర్పించడం జరిగింది.

## పాదచారిని ఢీకొన్న ద్విచక్ర వాహనం



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** నగరంలోని ప్రధాన కూడలి వద్ద గురువారం రాత్రి ఒ పాదచారిని ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. దీంతో పాదచారి యొక్క కాలు విరిగింది. వివరాలు.. మహారాష్ట్రకు చెందిన లారీ డ్రైవర్ రఘునాథ్ (48) నర్సాపూర్ మీదుగా తూప్రాన్ వెళ్లే తరుణంలో భోజనం చేసేందుకు లారీని రోడ్డు పక్కన నిలిపి, కాలినడకన చౌరస్తా దాటుతున్న సమయంలో ద్విచక్ర వాహనం అతి వేగంతో బలంగా ఢీకొట్టింది. ఆ దాటికి ఎగిరి రోడ్డుపై పడడంతో ఎడమ(ఒట్టి)కాలు విరిగింది. స్థానికులు క్షతగాత్రుడిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# రేవంత్ అయ్యప్ప స్వామికి శివ్వంపేటలో ఘన స్వాగతం



## 1300 కిలోమీటర్ల పాదయాత్ర అనంతరం డీజే-పటాకులతో స్వాగతం

**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 04:** అయ్యప్ప దీక్షను స్వీకరించి 1300 కిలోమీటర్ల దీర్ఘ పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేసిన శివ్వంపేటకు చెందిన సోంసాని రేవంత్ అయ్యప్ప స్వామికి గురువారం శివ్వంపేట మండల కేంద్రంలో ఘన స్వాగతం లభించింది. గత అక్టోబర్ 26న సికింద్రాబాద్ బషీర్ బగ్ అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో దీక్షను స్వీకరించిన రేవంత్ స్వామి, ఆ ప్రాంతంలోని అయ్యప్ప భక్తులతో కలిసి రోజుకు 40%-%45 కిలోమీటర్ల చొప్పున 38 రోజుల పాటు శబరిమాల పులిమేడు మార్గం ద్వారా పాదయాత్ర సాగించి సన్నిధానంలో స్వామివారిని దర్శించి ఇరుముడి సమర్పించారు. 40 రోజుల దీక్ష అనంతరం రేవంత్ స్వామి తన స్వగ్రామమైన శివ్వంపేటకు చేరుకోగా సన్నిధానం అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు తూప్రాన్-నర్సాపూర్ ప్రధాన రోడ్డుపైకి చేరుకుని డీజే సౌండ్, పటాకులతో, “స్వామియే శరణం అయ్యప్ప” నామస్మరణ నడుమ ఘనంగా స్వాగతం పలికారు. రేవంత్ స్వామి వారి పాదాలకు పాల అభిషేకంతో రైతులు, గ్రామస్తులు, మహిళలు నీళ్ల బిందెల సాకాలతో మర్యాదపూర్వక హరతులు ఇచ్చి స్వాగతించారు. తన పాదయాత్రలో సహకరించిన బషీర్ బగ్, శివ్వంపేట సన్నిధానం స్వాములకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వజ్జ శ్రీనివాస్, ఇసుగారి అరుణ్, శెట్టిపల్లి రాములు, వజ్జ రాజు, పంబళ్ల సందీప్, శేరిపల్లి నరేష్, పంబళ్ల అజయ్, వజ్జ ప్రవీణ్, వజ్జ నాగరాజు, ఇసుగారి వంశీ, వజ్జ నిరంజన్, శ్రీనివాస్, నవీన్, వంజరి సాయి, వారాల సాయి, తన్నీరు గణేష్, పంబళ్ల రాము, కుమ్మరి బాలాజీ, బాల్కంపేట మహేశ్, వంజరి శ్యామ్, వజ్జ శ్రవణ్, ధన్ రాజ్, ఇసుగారి కార్తీక్, సదాల శివుడు, సోంసాని నాగరాజు, పంబళ్ల హర్షిత్‌తో పాటు వివిధ ప్రాంతాల అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# కాట్రియల్‌ను అభివృద్ధిపథంలో నడిపిస్తాను

## గతంలో ఉపసర్పంచ్ పదవితో ఎంతో సేవ చేశా ను,,,

## గ్రామం ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా ఎన్నుకోండి,,,

## మాజీ గ్రామ ఉపసర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్

**రామాయంపేట ప్రజా జ్యోతి డిసెంబర్ 3**

పదవీకాలంలో కాట్రియాల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి గ్రామ ఉపసర్పంచిగా అందరికీ సహకారంగా ఉంటూ ఎంతో సేవ చేయడం జరిగిందని మాజీ గ్రామ ఉపసర్పంచ్ ఈ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొత్త స్రవంతి రాజేందర్ తెలిపారు. గ్రామంలో సిసి రోడ్లు తాగునీటి సరఫరాకు శాయ శక్తుల కృషి చేశానని తెలిపారు. ఈ ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో కాట్రాల ప్రజలు విజయాన్ని అందిస్తారని ఆమె తెలిపారు

కొత్త స్రవంతి గ్రామంలో అందరితో కులంతో సంబంధం లేకుండా వాయు వరుసలు తో అందరితో కలగొలుపుగా ఉంటారని ఆమె సహచరులు తెలుపుతున్నారు. ప్రచారంలో ముందుకు వెళుతూ గెలుపు కోసం ఎంతో కృషి చేస్తున్నామని తప్పనిసరిగా తన గెలుపు ఖాయమని కాట్రియాళ్లతెలిపింది. ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తారని ఆమె తెలిపింది.